కోనేరు



(కవి)

కవికొండల వేంకటరావు.

కోనేరు.

కొండకోనయు ——— వికసితోత్పల ——— దీర్ఘిక.

కవి

కవికొండల వేంకటరావు, బి. ఎ., బి. ఎల్.,

అభినవాంధ్ర కార్యస్థాన సుప్రకాశితము.

మొదటి కూర్పు.

1930.

వెల రు 0—4—0.

శ్రీ తారాపహా ముద్రాక్షరశాల, ముద్రితము.
నరసాపురము.

ఇదొక చిన్న ప్రహసనము.

రచన.
10—11—1923.

స్ఫురణ.
నరసాపురము.

ఇందువచ్చు పాత్రలు

పుల్లమ్మ
సావిత్రి
భావమ్మ
వెంకమ్మ
రామమ్మ
రుక్మిణమ్మ
వరహా.
సత్యవతి.

} కులకాంతలు.

కోనేరు కాపలా కాసేవాడు — గోపకుడు.

ఇందలి దృశ్యములు.

౧. పల్లెటూరి వీధి.

౨. కోనేటిగట్టు.

౩. నీరాటరేవు.

౪, దూరంగా రావిచెట్టు, గౌరిదేవి రాతివిగ్రహము, దగ్గఱగా తుమ్మిపూలుపూచిన చిన్న మొలకలు.

౫. గౌరిదేవి.

కోనేరు.

విఘ్నేశ్వరుని కృప విఘ్నంబులేక
యల సరస్వతి దయ నందంబు సెడక
యమ్మలా రక్కలారా జెద మిపుడు
హాస్యంబు నీతియు నలవడఁ జేయు
నచ్చపుఁ గత, సూడు డాదరబుద్ధి.

దృశ్యము ౧ పల్లెటూరు వీధి.

పుల్లమ్మ:— లోకమంతకూ పొద్దున్నే తెల్లారితే నాకు జాం పొద్దెక్కినా కాకులు కావనవు. అదేంఖర్మమో సాటివారంతా చెరువుకు మంచినీళ్ళకెడుతూవుంటే నాకింకా గుమ్మంలో ముగ్గెట్టుకోవడమన్నా కాలేదు [అని వాకిట ముగ్గుపెట్టుకొనుచుండును.]

సావిత్రి:—[చెఱువునకు నీళ్లకైఁ బోవుచు, పుల్లమ్మను జూచి] ఏంవమ్మో! పుల్లమ్మత్తా! ఇంకా ముగ్గులెడుతూ

నే యున్నావు?

పుల్లమ్మ:—[అట్టె ముగ్గుచెయ్యి దులుపుకొనుచు వెనుకకుఁ జూచి] సమయానికొచ్చావు. కోడలా! ఉండు. ఉండు. నేనూ చెఱువు కొస్తున్నా. [లోనికిఁ బోవు]

సావిత్రి:—రా! ఇక్కడే నుంటుంటా. [అని యాగును.]

పుల్లమ్మ:—[లోపలనుండి యొకబిందెతో గబగబ యీవలకు వచ్చుచు పిల్ల కాలికడ్డుపడుట నభినయించి] ఓసి! రాలుగాయిముండా! నా వెనకాలే మిణక్కుపోతేయింట్లో అణిగుండలేవు? ఎక్కడకు వెళ్లినా వెన్నమ్మలాగు వెంటాడిస్తావు. [అని కొట్టనుద్దేశించి కొడుకును నిరూపించి] ఒరేవు! రామిగా! రాలిపోయావురా! ఎక్కడ చచ్చావు. అంతా నేను చెఱువుకు వెళ్లేటప్పుడే హాతంవారుతారు. [అని యత్తగారి నుద్దేశించి] కాస్సేపు మనమరాల్ని చూసుకుంటూవుండలేవుటమ్మా? పొయ్యిమీద ఎసరజేసాలే ఇంతలోకే పాణాలుఃపోవు. ఈవల గొళ్లెమేసి పోతున్నానమ్మా [అని వీథితలు పీవల గొళ్లెమేసి] దిక్కుమాలిన సంతగాని నడువమ్మా నడవు. వెళ్ళే దాన్ని నిన్నుకూడా ఆపా. [అని సావిత్రితో గలిసి

నడచు]

సావిత్రి:—అత్తా! ఏమిటమ్మా! ఎప్పుడూ గందరగోళమే. బయట పడేశావు. పయట సరిగా సద్దుకో. చెఱుకు వెళ్లి మందిస్తే తెచ్చుకోవడాని కింతహడావిడా?

పుల్లమ్మ:—నేనాడావిడ్ని కాబట్టి నాకు హడావిడి, బయట పడ్డ ముసుగు! మీరంతా మగావిళ్ళు. మీకేహడావిడెందుకు? [అని పయట సద్దుకొనును.]

సావిత్రి:—అప్పుడే ఏమిటో అన్నావనే?

పుల్లమ్మ:—కాదోమరి. ఈవేళ పథ్యంతినవచ్చునని వైద్యుడన్నాడు. అన్నాడో లేదో ఏమంటే ఏంవిందో నల్ల మందుముద్ద.

సావిత్రి:—మీ అత్తగారేనా?

పుల్లమ్మ:—అత్తగారే! దాని మొహాన్ని నిప్పులోయ్య. మొగం కడుక్కోకుండానే పొట్లకాయ పోపునేస్తూ! బీరకాయ పచ్చడిచేస్తూ! కారప్పొడి చేశావా? కత్తివేపాకోశావా? ఎసరడెయ్యి, పెసరట్టు చెయ్యి, అని నాఎముకలు కట్టిపోను కనుక ఎలకలు కొట్టికేస్తాయి ఆలా ఒకమూల కొట్టికెయ్యడం, ఒకమూల

కూసుకుంక చిఱ్ఱుబుఱ్ఱుమంటూ చెఱువుకు వెనకా
లే వస్తానని చెంగట్టుకు దిగలాగడం. చస్తున్నా ఏం
వనుకున్నావో!

సావిత్రి:—మీఆయన కాసంతసేపు చంటిపిల్లను కనిపెట్టి
తియ్యరటమ్మా!

పుల్లమ్మ:—మాయింటాయనా? ఆయమంతా అదోమా
యః. టింగురంగామని వెండ్రుకలు నెఱసిపోతున్నా
గాని 'క్రాపింగు'దువ్వి ఉప్పిడిపిండో మినుపకుడుమో
డబ్బులపాటివాడి కొట్లోకొట్టిడబ్బెట్టి అప్పుడే ఎక్క
డో చీట్లాడుతూవుంటారు. నేకాపరాని కొచ్చినప్ప
ట్నించి అదేమచ్చు. రెండు జాములకు అదేజావు బ
డేజావు.

సావిత్రి:—అబ్బాయి రాముడు?

పుల్లమ్మ:—వాడో దేశద్రిమ్మరి. వాడి అజాపజా ఎవరికై
నా కావాలా? వాడిజోలా కొంతా! పిల్లని తియ్యడాని
కన్నా వుండకుండా తరవాణికుండా వణ్ణము తిని త్రి
పాదిలాగు అస్తమానం ఊరట్టుకు తిరుగుతాడు. మ
ళ్ళీ అంతా నన్ను సుఖపెట్టేవారే. చెబుతే నమ్ము
తావో లేదోకాని నీపేరింటి సావిత్రిసాక్షిగా యమ

లోక మనుభవిస్తున్నా, ఆపిశాచపుకాణాచి ఆచారానికి నేను చద్దివణ్ణం తిని వంటచేస్తే పనికిరాదు. ఈ పొద్దు నిజంగా చస్తున్నా. అటుపులోకి చూడు ఇల్లాలా! చూడు. నాలుగు రోజులునుంచి రెండుపూట్లా పొరిస్యకాక ననుకుంటాను. కన్నీరాశికే పోస్తా. ఎఱ్ఱగా ఎఱుపులు. తెల్లారేసరికి అంటుకుపోయి నల్లతెప్పలు ఎంతకూవిడవు? [అని కళ్ళు జూపును]

సావిత్రి:—దానికేమీ లేదు. జోడెట్టుకుంటే కుదురుతుంది.

పుల్లమ్మ:—చెప్పులుజోడే?

సావిత్రి:—చెప్పులుజోడైతే కళ్లకెందుకు చెబుతాను?

పుల్లమ్మ:—ఈనవడా ఆదవడా చెబుదువు. కంతకుదగ్గ బొంతవి. మాటలు నేరుస్తున్నావు నన్నొప్పేను, చెప్పులు జోడుకాకపోతే యింకేం జోడుంది. ఈరోజోడ్లో వియ్యపురాలా అన్నారు. వియ్యపురాల్జోడా?

సావిత్రి:—ఆజోడైతే చెప్పులుజోడుకంటేకూడా బాగాపనిచేస్తుంది.

పుల్లమ్మ:—ఆడపిల్లలను కంటున్నావులేగాని చెప్పవో!

సావిత్రి:—కళ్ళజోడు. ముక్కుమీద నెక్కుతుంది. రెండు కళ్ళను ధగధగ లాడిపోతూఉంటుంది. చెప్పలేకంటూ

సింగారిస్తుంది. అదివుంటే నీకు వేత్తే ముక్కుపుడ కక్కఱలేదు. చెవల్ని జుంకా లక్కఱలేదు. చూ స్తుంగాని మా ఆడబిడ్డ ఈలావస్తుం దిప్పుడు. ఆవిడ కళ్ళనుంటాయి. అదిగో! [అని దూరమునఁజూపును]

పుల్లమ్మ:—ఏమిటి? ఆవిడమారికే వెత్తుకిస్తినదాని లాగాలా ప ఱుగెత్తుకొస్తూంది. కాస్తైనా కేకెయ్యవో? కాలికి చ డాపులున్నట్టున్నా యేంవిటి? అదేంవిట మ్మో! గొడు గుకూడా విప్పుతూంది. చెఱువుకేనా ఏంవిటి ఆరా వడము.

సావిత్రి:—చెఱువుకే.

పుల్లమ్మ:—అయితే బిందైనా చెంబైనా అక్కఱలే.

సావిత్రి:—ఆవిడమాటుకే చెఱువు చూడ్డానికి వస్తూంది.

పుల్లమ్మ:—దిబ్బాదిరుగుండం చూడ్డాని కేంకాదు? అలాఅం టే నీఆడబిడ్డ నన్నానని అప్పుడే నీకు అలక కాం బోలు.

సావిత్రి:—నాకేం అలకమ్మో తుంటికొడితే పళ్లురాలాయని

పుల్లమ్మ:—నీకు అలక లేకపోతే ఏదీ ఒకమాటు పకపకా నవ్వి ఆవిడగార్ని అక్కడుండమన్మో అని ఒక్క మాటు కేకవెయ్యి. నీవు వెయ్యలేకపోతే నేనే వే

స్త్రా. ఓవిదా! ఓవెఱ్ఱి ఆవిడా! వెఱ్ఱివేసకాయ. వెన క్కిచూడనే చూడదు. ఆవిడ పేరేవరు సావిత్రి!

సావిత్రి:—వరహా. ఈవీధికిరాక ఆమె ఆలా మళ్ళిపోయిం ది. చుట్టుదారిని వస్తుందనుకుంటూ చెఱువుగట్టున.

పుల్లమ్మ:—వడహా! [అని కేక వేయును] వడహా! ఆ పేరు నా కు తిరగదో?

సావిత్రి:—తిరగదని చెప్పొస్తేనా చదువుకుంటేనా? వరహా! [అని కేకవేయుచుండును.]

పుల్లమ్మ:—వరహాఅంటే వరహారా లేదుకాని భావన జీలక ఱ్ఱ వచ్చింది.

[భావమ్మ అను ఆమె బిందెతో ప్రవేశము]

భావమ్మ:—వరహాకాదు మొహారీ. ఏమిటి సావిత్రీ! నీ కూ్కడా బొమ్మిగా మతిపోతూవున్నట్టుంది. వీధమ్మ ట మగవాళ్లు నవ్వుతూరన్న మాటైనా లేదు.

పుల్లమ్మ:—భావమ్మొదినా! దానికూ్కడాలంటే నాకు లేద న్నమాట యేమిటి. నామూలంగా పిలిచిందిలే. ఇం తలోకే మీాయింటి ఆడపడుచుతనాని కేమిాలోటు రాదు.

భావమ్మ:—చాల్లే అన్నిటికి నీవే పూనుకొని వస్తావు?

పుల్లమ్మ:—ఏంచెయ్యమంటావు. నాముఖారవిందము, గుండుసూదిలాగు నీవు పొడుచుకొని రావడం బాగుండేం?

భావమ్మ:— అదికాదో పుల్లమ్మొదినా? నిన్నన్నానా చెప్పు మఱి?

పుల్లమ్మ:—కూడా అంటే.

భావమ్మ:—కూడాఅంటే కూడాఅన్నమాటే; అరుగోచూడు మనకూడా రాబోయ్యేవారంతా ఆరామమ్మ, ఆబొడ్డపాటివారి వెంకమ్మ, ఆరేణిగుంటవారి రుక్మిణమ్మ.

పుల్లమ్మ:— ఓహో!

ముగురాడువాండ్రు గూడిన
సుగుణాకర పట్టపగలె చుక్కలు పొడుచున్.

[అని అందఱును గుమిగూడి గుజగుజలు వోవుచుందురు]

సావిత్రి:—బాగుంది సోద. అదిగో చూడండి. సత్యవతి అప్పుడే ఒకబిందె యింట్లోపోసికొని రెండవ బిందెకు వెడుతూవున్నది. మనకిక్కడేనక్కలు కూస్తూన్నాయి.

వెంకమ్మ:—దానికీ మనకీ సాటవటర్రి! దాన్నింతప్పట్నించి ఎఱుగుదును. ప్రొద్దున్నే లేస్తుంది. పిల్లలను లే

పుతుంది. వాళ్లా తానూ కల్యకృత్యాలు దీర్చుకొన్నాక పిల్లలకు తలలుదువ్వి నీళ్లుపోసి శుభ్రమైన దుస్తులు తొడుగుతుంది. తాను తలదువ్వుకొని నీళ్లుపోసికొని శుభ్రమైన పొడిబట్ట కట్టుకొని, చెఱువుకు వెళ్ళి రెండుబిందెల మంచినీళ్లు రెండవకంటివారికి తెలియకుండా ఇట్టే వెళ్లి అట్టే తెచ్చుకుంటుంది. పెందలకడే వంటచేసి అత్తమామలకు బత్తితో పెట్టి భర్తా తానూ భుజించి, ఎంతో చక్కగా నేర్పుగా ఇల్లు దిద్దుకుంటుంది. తీఱికున్నప్పుడు మనకుమల్లే పెత్తనాలకుపోక పుస్తకంతో కాలక్షేపం చేస్తుంది. చదివి అర్థం చెబుతుంది. మొన్న మధ్యాహ్నం గాబోలు చూచాను. అత్తగారిని కూర్చోబెట్టి రామాయణం చదివి అర్థం చెబుతూవున్నది. వినడానికి గనడానికి ముచ్చటేసింది.

పుల్లమ్మ:—వినడానికి ముచ్చటేసినా వెయ్యకపోయినా కనడానికి ముచ్చటేసింది. నడవండి, అడుగెయ్యండి. సావిత్రమ్మా నేనూ అయితే ఈపాటికి నీళ్లుముంచుకుని ఇంటికివెళ్లి కూరపోపెడుతూ వుందుము.

రుక్మిణమ్మ:—ఏంగూరమ్మా! ఈవేళ మీయింట్లో!

పుల్లమ్మ:—నిన్న గాక మొన్న కాపరానికొచ్చావో లేదో మాయూరు, నీకూ నాతో సరాగమే! ఏంకూరా?

రేనిగుంటకూర.

రామమ్మ:—పుల్లమ్మ మఱీ పిల్లమ్మ అవుతోంది. మళ్లీ ఓమన గుంటలాడేటట్టుంది.

పుల్లమ్మ:—నేనన్నదానికి పెడర్థము చేసికోకపోతే మన కండక్కీ నవ్వుతూంటేపడే చెక్కిలిగుంట లనుకో కూడదూ? [అని అనుకుంటూ నిష్క్రమింతురు.]

దృశ్యము ౨ — కోనేటిగట్టు.

కాపలాకాసేవాడు:—"ఎల్లి ఎల్లి కెళ్లినాను గోంగూరకే
మాయదారి అత్తగారు గోంగూరకే"

[అని పాట మొదలుపెట్టి అంతలో చెఱువులోనికి దున్నపోతు దిగడం చూచుట అభినయించి] "ఎహేయ్! ఎహేయ్!" [అని, పోతు పైకెక్కిపోవడము చే శాంతించి తనకు తెలియకుండ వచ్చిదిగిన ఆడువాండ్రి నుద్దేశించి] ఈయూరు కోనేరుకు కాపలాకాసే కన్న ఏకాపుల కంపతంలోనైనా పాలేరుతనం చేసు

కుంటూ గొల్లను గానుకోవడం మెఱుగు.—బట్టలు పుతక్కండి—చూ మ్మగాహూ! పుల్లమ్మామ్మగారూ!అంటే, పుల్లమ్మగార్కి పుస్సు—అస్సు! ఇస్సు! అవిగో? మేటిడు. బిందెతోమకండి అవ్వగారూ! భావమ్మవ్వగారూ! అంటే, భావమ్మగారికి బారెడు. గండ్రిసు కొట్టి మొంపఱ్రిశాయ రాసినట్టదే రాయడం. అదిగో కాగుబింపె.—స్నానంచేయకండి, తల్లిగారూ! సావిత్రిమ్మతల్లిగారూ! అంటే సావిత్రిమ్మగారికి తగని తామసం—నూనెరాయకున్నతలతో అదిగో! బుఘుకుబుఘుకు మునగ లేవ మునగ లేప—బందచెయ్యకండి అప్పగారూ! వెంకమ్మప్పగారూ! అంటే వెంకమ్మగారికి అరికాలమంట. కసపిస—అదిగో పేడత్రొక్కొచ్చిన కాళ్ళతో—గట్టాడ గొట్టకండి—అక్కగారూ! రామక్కగారూ! అంటే రామమ్మగారికి రవరవలు రుసరుసలు—అదిగో కాస్త పచ్చమట్టిఅంటూ బెల్లుకుబెల్లే—పావంచాలమీద ఇందుగతీయకండి అమ్మగారూ! రుక్మిణమ్మగారూ! అంటే రుక్మిణమ్మగార్కి కారాలు మిరియాలు. అదిగో! నొక్కినొక్కి ఒకటే అరగతీత— ఆ! ఆ! ఆ! [అని వేఱుద్దేశించి] గ

ప్పుచిప్పగా! మరిడిగా! ఒరేవు మరిడిగా! గొడ్లను ది గేస్తున్నావు. ఎహేంయ్! ఎహేంయ్! మళ్లేంయ్! మళ్లె య్!—[సత్యవతి వచ్చుట జూచి] మీారా! సత్య వతమ్మగారూ! అమ్మా! వెళ్లండి! వెళ్ళండి! దణ్ణాలు. ఆనక మీాయింటికొస్తా! కొంచెం నెచ్చనన్నంలోకి. పచ్చడుంటే పెట్టించండేం—ఎహేంయ్! ఎహేంయ్!మ ళ్లెయి! మళ్లెయి! [వరహా వచ్చుట చూచి] వహ్వా! వహ్వా!—[తిరిగి మఱియొకవైపు మఱలి] ఎహేయ్ ఎహేయ్! నన్ను లెక్కాటక మానను. ఈడిస్కమా లిన గొడ్లని పూర్వకాలంలో కిటస్మోల్లా కాసేవా డో—[తనలో కూనరాగం తీసికుంటూ]

"వాకరి వాకరి కొప్పులోను
గుప్పిడేసి మల్లెమొగ్గలు
సత్తెబొంన కొప్పులోను సన్నజాజులు."

ఒరేయి! ఒరేయి! ఓరి! గేదెనల్లా ఒగ్గెయ్యడమే? ఒ గ్గెయ్యడమే? [అంటూ నిష్క్రమించును.]

దృశ్యము ౩ ... నీరాటరేవు.

... ♦ సత్యవతి దిగి నీళ్లు ముంచుచు ♦ ...

పాట.

ఆహా! యీకాసారము
మోహన జలపూరము.

i అందమైన తామర పూ
లింగవిచ్చు హాసముగా
మందముగను పైరుగాలి
యందుకొనెను హాయిగా [ఆహా]

ii ఇందుధరుని శిరముగంగ
కెంపు సరసు సారము
చింపు చిన్ని కెరటాలను
గందగుఁ గడఁదీరము. [ఆహా!]

[అని నీళ్లబిందెతో వెలికి వచ్చును.]

[నిష్క్రమించును.]

దృశ్యము ౪ — [దూరంగా రావిచెట్టు, గౌరిదేవి రాతివిగ్రహము, దగ్గఱగా తుమ్మిపూలు పూచినచిన్ని మొలకలు. సత్యవతి నిల్లబింపె రావిచెట్టు చుట్టునున్న తిన్నెపైనిబెట్టి తుమ్మిపువ్వులు కోయుచుండును. "వరహా" అను నామె అటు వచ్చుచుండును.]

— ◆ —

వరహా.—ఏమిటమ్మా! సత్యవతమ్మా! నీవు ఈవూళ్లో ఉన్నావు?

సత్యవతి:—వరహాలూ! ఎప్పుడొచ్చావు. ఏదో మాటమీద మాటొచ్చి మీవదిన సావిత్రి నీవీమధ్య వొస్తావంది. ఫలానప్పుడనిమాత్రం చెప్పలేదు. నీవంట్లో బాగా ఆరోగ్యముగానున్నదా? మావారి కీవూరు బదలాయింపయింది. ఇక్కడ ఉంటున్నాం. ఎప్పుడో బడిలో చిన్నప్పుడు చదువుకున్నప్పుడు చూచా! మళ్లీ ఇన్నాళ్లకు నీసందర్శన మబ్బింది. నేడెంతో సుదినం. ఇంకా నాలుగు రోజులుంటావా? ఈలాగెక్కడినుంచి రాక?

వరహా:—ఉంటా! కలుసుకుంటా! కాస్సేపాలా "షికారు"

వెళ్లి సృష్టివైచిత్ర్యములను గనిపెట్టి, మంచిగాలిని పీల్చి వస్తున్నా—ఏమిటమ్మా! కోస్తున్నావు?

సత్యవతి:—ఇవా? ఇవి పార్వతీపరమేశ్వరులకుఁ బ్రీతికరముల్తై, ధవళనిర్మలినముల్తై, వినయవిధేయతలకు దాహారణములా అన్నట్లు ఆకులచాటున నణగి మణగియుండు తుమ్మిపువ్వులు.

వరహా:—నీజడలోవి?

సత్యవతి:—అవా? అవి యిచ్చకోలంది పేసయిల్లాండ్రు సయితము గోసికొని కొప్పులందున ముడుచుకొను పచ్చగన్నేరుపువ్వులు కొన్ని, వేకువనే లోకబాంధవుని విలోకించుచు సతిసుందరంబుగ వికసించి సువాసన రహించు నెరబ్రాయపు పూరేకులు కొన్ని.

వరహా:—అవంటే తల్లో పెట్టుకున్నావు? అడుగులడుగున నలుగుచుండు నలుసుల్లాంటివి వేమి చేయుదువు?

సత్యవతి:—వీనితో గౌరిదేవిని పూజింతు.

వరహా:—గౌరి అన?

సత్యవతి:—పూర్వకాల ముప్పులో అక్కడ ఆ రావికిరించ వెలిసిన వేల్పంటారు. కాని గౌరిఅన నాఅభిప్రాయము జగత్తంతకు ఆధారభూతమైన శక్తి. ఆశక్తి

లేనిదే మన మే పనీ జేయనేరము.

వరహా:—జగత్తుఅంతా శక్తిసుంపొ మగు నెడల ఈశ్వరభా
వమేమి?

సత్యవతి:—ఈశ్వరుఁడన మనలో నిమిడియున్న శక్తిని మన
కిహపరసాధనముగఁ బరివర్తింపఁజేయు నొక యిం
గితవ్యక్తి. రెండింటికిని భేదమేమియులేదు. కావు
ననే భార్యాభర్త లొకరెక్కువ యొకరు తక్కువ
యని యనుకొనకుండ నన్యోన్యము ప్రేమించుకొను
చు నన్యోన్యము గౌరవించుకొనుచు తమతమ వి
ద్యుక్తధర్మములను నెఱవేర్చుకొనుచుండవలెను.

వరహా:—ఇంతమాత్రము మనము మనస్సులో నుంచుకొ
నిన చాలదా? బాహ్యాడంబరముగ పువ్వులతో ది
వ్వెలతో పసుపుకుంకుమములతో శృంగారాలతో ధా
రాలతోఁ బూజసేయవలెనా?

సత్యవతి:—ఆహా! భగవదారాధనమంటె, పూజనిమిత్తము
పువ్వులుగోసినా, గంధముతీసినా, వస్తువులు జేసినా,
మన మనస్సు మంచి నలవఱచుకొనుచు, సృష్టియం
దు గౌరవభావము నినుమడించుకొనును. ఎందుకు?
నేను మాయింటియొద్ద ఒక చిన్న పూలతోట వేసి

తిని. అందేనిత్తైము మల్లి, నిత్తైమల్లి, బంతి, చామంతి, మందారము, మంకెన్న, జాజి, విరజాజి, నీరగోరింట, నీలాంబరము ఏదోఒకటి విరివిగఁ బూయుచు ఆపరమాత్మయొక్క అపారమైన ప్రేమను ప్రకటించుచుండును. ఆపూలపైఁబడు మంచునీటిబిందువుల ముందు పన్నీరెందు కనిపించును. కొమ్మలపైనుండి వీతెంచు విమలవాయుపోతములముందు విసనకఱ్ఱలు మూలబడును. రేకులపై రంగులముందు కల్లబొల్లి సింగారాలు సిగ్గుగొను. ఇఁక బాహ్యాడంబరమున కెడమేది?

వరహా:— నీవాగ్ధోరణి వర్ణనాతీతమగుఁగాని చెప్పుఁడన ఆరాయి యొక్కటేఁ?

సత్యవతి:— అక్కైవరనిరి? దేవుఁ డంతటను నిండియున్నాడు. చిన్న గులకరాయియందును, పెద్దబ్రహ్మాండమందును ఒక్కరీతిని విలసిల్లుచున్నాడు. రాతిని బూజించు టేలనన: ఆసమార్చనమందు మనకు నిదానము నమ్మకము భక్తి కుదురును. నీకు గనుక ఒక్కసారి కాసంత రాతియందు, కదలా మెదలని రాతియందు, కఠినమైన రాతియందు, భగవంతుఁడు

న్నాడను నమ్మకము చిక్కుబట్టినా — ఆరాత్రిపై న ల్లనాడుచు చల్లనిగాలి వీచు రావిచెట్టునందు, వేప చెట్టునందు, ఆచెట్లపై వానగురియుచు సంచరించు మేఘములందు, ఆమేఘముల చాటునుండి వెలుతు రిచ్చు సూర్యచంద్రనక్షత్రాదులయందు ఆసూర్య చంద్రులకు చోటిచ్చు ఆకాశమందు ఆఆకసముక్రింద మనోహరంబుగనుండు పచ్చని పంటభూమియందు అంతటను భగవంతుడున్నాడను నమ్మకము సహజ ముగ తనంతనే ప్రబలు. కేవలము రాతియందే దే వుడున్నాడని పూజించువారు మూర్ఖులు. రాతియం దు దేవుడు లేడనుకొనువారంతకన్న మూర్ఖులు. భ గవంతుని మనస్సులో నమ్మినవారికి చరాచరజంతు కోటి సమస్తమందును రాళ్లయందును శిల్పయందును అంతటను కనిపించు. ప్రహ్లాదునకు నృసింహమూర్తి స్తంభమందు ప్రత్యక్షమయ్యెనని మనము చదువమే? కావలసినది భక్తి. భక్తిలేనిపూజ పత్రిచేటు.

వరహా:— సరే. రాయిఅంటే సృష్టిలోనిది. రావిచెట్టంటే సృష్టి వేసింది. వాటిని పూజింపవచ్చుననుకుందుము. కాని బంగారు ప్రతిమలకు, ఇత్తడిబొమ్మలకు, గోడల వెల్ల

కు బొమ్లెట్టి పూజిస్తారే వాటి నేమందువు?

సత్యవతి:—తల్లి కానా! అవి పురాణములలో చెప్పబడ్డ మహాపతివ్రతలను గురించి పుట్టబడ్డవి. అవే మనకు ముక్తి నిచ్చునవి. భగవద్భక్తితత్పరులమై మన కేమియు నక్కఱలేదని మనముండవలెనన్న నుండవచ్చును. కాని పురాకృత ప్రకృతసంబంధమైన సంసారబంధమందెప్పుడు మనము ప్రవేశించుచున్నామో అప్పుడు మనకు కష్టనిష్ఠురములు తప్పవు. అట్టికష్ట సమయములందు మన మెట్లు నీతిపరులమై యుండవలెనో, మన పాతివ్రత్యము నెట్లు మనము కాపాడుకొనవలెనో ఎట్లతిథుల సత్కరింపవలయునో, అత్తమామల నెట్లుభక్తితో బూజింపవలయునో, ఎట్లు దుష్టుల బారినుండి తొలగిచనవలయునో, ఎట్లనుదినము శుచిశుభ్రతకలిగి సంతోషముతో నొప్పవలయునో, ఎట్లు ఇల్లుదిద్ది తీర్చుకొనవలయునో, నేర్పు ఓర్పు ఎట్లుండవలెనో మొన్నగు సమస్తసద్విషయములూ ఆవ్రతములకు మూలములైన మహాయిల్లాండ్రి కథలను జెప్పుకొనుటలో మన మనస్సుల పట్టియుండి కష్టకాలమున మనల గట్టెక్కించు. గ్రుడ్డిగా చేనబడ్డట్టు కాకుండ అర్థముచే

సికొని సదాచారసంపత్తిని చేసినవో మనకవి యెం
తయో మేలుసేయు.

వరహా:—మఱి నీవు ఏమివ్రతములు పట్టినావమ్మా!

సత్యవతి:...అన్నీని. ఈవేళ నాకు శుక్రవారము.

వరహా:-నీకు ఈవేళ శుక్రవారముకదా, ఎంతో ఆచారవం-
తురాల్నంటున్నావుకదా. చెర్లో నీళ్లుపోసుకోకుండా
తడిబట్ట కట్టుకోకుండా, బిందె తోముకోకుండా మం
చినీళ్లింటికి తేవచ్చునా?

సత్యవతి:...నన్నన్నందుకు కామగాని వరహాలు గబుక్కున
ఎవర్నీ ఆలా అనరాదు. మన మెప్పుడూ మంచినీ
ళ్లు త్రాగేచెర్లో స్నానము చేయరాదు. అందులో
బట్టలుతకకూడదు. బిందెలు తోమతగదు. అంతి
యుకాక తడిబట్ట కట్టుకొని అది ఒంటినంటిపెట్టుకు
నీళ్లోడతూవుంటే వీథమ్మట ఆడుది నడచుచున్నను
మంచిదికాదు. మనయొక్కయు మన సంఘముయొ
క్కయు ఆరోగ్యమును కట్టుబాటును మనము కాపాడ
వలయును. అందుచే నేనుదయముననే ఇంటియొద్దనూ
తికడనే బిందె తెల్లగ తోముకొని, అక్కడే రాతి
పైని బట్టలుతుక్కొని, నీళ్లుపోసికొని మడిచీర కట్టు

కొని, మంచినీళ్లు తెచ్చుకొందును. నీళ్లుపట్టుకొని వచ్చుటలో వీధిలోని ధూళీ దుమ్ము, ఆకుఆలము పడకుండునట్లుగను నీళ్లునుంచుటలో వడపోత కనువుగ నుండునట్లును, తెల్లని యంగవస్త్రమొకటి ఆపరిశుభ్రమగు బిందెపై కప్పియుంతును.

వరహా:—బిందె నీవే తోముకొని, బట్టలూ నీవేఉతుకొని నీళ్లూ నీవే తెస్తావా? సత్యవతీ! ఇన్నిపనులు చేసికొన్న వెనుక ఇంకా నీకు షికారు వెళ్లే "ప్లెజరు," వార్తాపత్రికలలోని సంగతులు తెలిసికొనే "లీజరు" ఉంటదనుకొంటా.

సత్యవతి:...ఉండదనుకుంటే ఉండదు. చైత్రమాసములో మాకుటుంబమంతా భద్రాచలయాత్ర చేసినాము. అప్పుడు పట్టిసము పాపికొండలు పర్ణశాల కన్నులపండువుగ చూచి వచ్చినాము. సాకావిహారములకు బోయి అల్పాహారములు భుజించునప్పటికన్న యెక్కుడు వింతగ యెక్కుడు సంతోషముగ దారిలో ఇసుకతిప్పలమీద వండుకొని తిన్నాము. వైశాఖ మాసములో విశాఖపట్టణము మాఅన్నగారి పెద్దమ్మాయి పెళ్లికివెళ్లి సింహాచలము చూచివచ్చినాను

ఆమాధవధార ఆకాశధార వర్ణనాతీతములు. జ్యే ష్ఠాషాఢ మాసములలో మామిడితోటలో కాపుర మున్నాము. అప్పుడుకూసిన కోయిల ఇప్పటికిని నా చెవిలో కూస్తూవున్నట్లుండును. శ్రావణమాసములో ఇంటింటికి శనగలకు వెడతాను. స్నేహితురాండ్రింద ఱిని పలుకరిస్తాను. భాద్రపదమాసమందు వినాయ కు చవితికి పురాణం వింటాను. ఆశ్వయుజమాస ములో అట్లతద్దికి దసరాపండక్కి అందఱమూ కలసి ఆటపాటల నానందంగా గడుపుతూవుంటాము. ఇట్లే ఎప్పటికప్పుడు మనకు విజ్ఞానమును, వినోదమును, గ ల్గించు పండుగులు, పర్వదినములు, తీర్థములు సార్థ ములు మన పూర్వు లేర్పాటుచేసియే యున్నారు. వానికొఱకని చెప్పి పనికట్టుకొని రోజూ 4 గంట లకో చావడిలో సమావేశం కానక్కఱలేదు. శా స్త్రలంటావు. ఒకపత్రిక చదువుకొని అందులోని అంశములు గ్రహించి అందలి మంచిననుకరిస్తే పది వేలు. చూడు. వరహాలమ్మా! అన్నీ మనం చేసికో వడములో వున్నది. ఈవేళ భర్తకాసంత భోజనము నకు రావడము ఆలస్యమైనా విసుక్కుంటూ కసు

తుక్కంతా ఆపిల్లనుకొట్టి ఈపిల్లనుతిట్టి చెంబుతన్నేసి గిన్నె బోర్లదోసి ఉన్నపని రెండింతలయ్యేటట్టు కాళ్లాచేతులా తొక్కుక్కుళ్లా దేకంటూ ఉరవంతసేపూ వాల్మీక రామాయణం చేతబుచ్చుకొని నిశ్చలబుద్ధితో పఠిస్తూంటే శ్రేయస్సు. అప్పుడు మనోకష్టాను చిట్టిచిట్టికథలు, ఇతిహాసాలు, చెప్పవచ్చును. కాలము మనము వృథాపుచ్చరాదు.

వరహా:...అవునో! అంతా మనం చేసికోవడంలోవుంది. అనుకోవడంలోను అట్టహాసంగా ఉపన్యాసాలివ్వడంలోనూలేదు. సత్యవతమ్మా! నిన్ను జూచినకొలదీ నాకుకూడా ఈగొడుగూ ఈబూటుసూ ఈసులోచనాలు తీసివేసి బిందెత్తుకొని చెఱువునుండి మంచినీళ్లింటికి గొంపోవాలని కోరిక పుట్టుచున్నది.

సత్యవతి:...నీమాటకు నాకుచాలా సంతోషము వేస్తూంది. మన మర్యాద కాపాడుటకు మన ఆరోగ్యము నిలుచుటకు మనకట్టూ మనబొట్టూ అవలంబింపదగ్గవి. ఆముక్క నేను మొట్టమొదటనే అనాలనుకున్నాను గాని అవి నీకెట్టి సదుపాయమిచ్చుచున్నవో అని ఊరకున్నా. మఱియు నింటి సంబంధమగు బట్టలుత

కడము, నీళ్లుతోడడము, పాదులు పెంచడము, ప్రా
లుకోయడము మొదలగు ఐచ్ఛిక సేవ మనకు వ్యా
యామము. బిడ్డలయొక్క చదువుసంధ్యలు కనిపెట్టి
చూడడము, వారిపరిశుభ్రితసౌశీల్యమునిలబెట్టడము
మనముచేయు దేశ సేవ. యేమన మనయిప్పటిచిన్నిబిడ్డ
లేముందుముందు పెద్దవారలై మన దేశ ముద్ధరించువా
రు. ఇరుగుపొరుగువారు నొవ్వకుండ, ఊరిలోవారు
మనపై రాలురువ్వకుండ జాగ్రత్తతో మెలంగుటయే
మన సంఘజీవనము.

వరహా:—తల్లీ! ఇవన్నీ తోడివారికి బోధ సేసి వారినికూడ
నీతోగ్రవకుం దిర్పికొనుము.

సత్యవతి:— ఎప్పుడును జెప్పుటకన్న జేయుటమేలు. అమ్మా
వరహాలూ! నిన్న చాలసేపనవరసరముగ నాపితి.
మన్నింపవలయు.

వరహా:-నీవు నన్నాపలేదు. నేనే నిన్నాపితిని. నన్ను మన్నిం
చి నీతోంగూడ నేను గౌరిపూజసేయుటలో జతగా
గైకొనుము. నీవంటియుత్తమురాలు ముల్లోకము
ల కలంకారము: ఇప్పుడే యింటికిం జని బిందెతో వ
చ్చుదాన. [అని నిష్క్రమించును.]

సత్యవతి:—శుభస్యశీఘ్రము. అవశ్యము రమ్ము. నేనిందే యుందు. అహహో! వరహాని చూచి ఆమెవల్ల సమస్తము వినికొంటిని, ఆమెతోఁగూడ తక్కుంగల నాసోదరీమణులెల్ల ఇటు వచ్చుచున్నారు. నేనును గౌరిని డాసియుందు. [నిష్క్రమించును.]

దృశ్యము ౬ — గౌరీపూజ — పాట — ప్రదక్షిణము.

అందఱు:— భానోదయమునకు ముందె
పక్షికన్నముండి లేచెదన్ ॥
స్నానమింట జక్కఁజేసి
సంపూర్ణముగ మడిఁగట్టెదన్ ॥
మౌనముగ నే పసుపుపసుపు
సదనమునుండి తెచ్చెదన్ ॥
అనుదినము నంబా! నీకు
అర్చనమును జేసెదన్ ॥
తల్లి! కావు నన్నెప్పుడు
తల్లి! దయన్ గనుమినన్ ॥
ఉల్లమలర నీదుపట్టు
చుట్టిన మ్రొక్కెదన్. ॥

కో సే ఉ.

సత్యవతి:— అత్తమామల [illegible] సేవ
అంధులైన [illegible]
అల్ల సాధ్వి సావిత్రిని
అనుసరింతు [illegible] ॥

పుల్లమ్మ:— ప్రియుని [illegible] విడని
ప్రేమ నడపి సు[illegible]క్కనే
అఖిలపుణ్యాం[illegible]
నాత్మలోన [illegible] ॥

సావిత్రి:— [illegible]
[illegible] దా
ధర్మబుద్ధి [illegible]
[illegible]పది నేను [illegible] ॥

వరహా:— కలహాక[illegible]
కొలువు సేయు చు[illegible]
సత్యశౌచ [illegible]
చంద్రమతి స[illegible]వన్ ॥

— ౦ —

శాంతమ్మ:— శివ కేశవ స్వయంభువులు
చిన్నిపాప లైనగను
అప్పు డాలించి లాలించిన
అనసూయను పొగడెదన్ ॥


శ్యామమ్మ:... భర్తతోడ వనమునేగి
భావమునను సీత నా
మహిని ...
ప్రాణేశ్వరుని ... ॥

భామమ్మ:... కష్టనిష్ఠురములు కోర్చి
కలినిబాసి నలునిగన్న
ధన్యత గనుగొన్న సాధ్వి
దమయంతిని దలంచెదన్ ॥

రుక్మిణమ్మ:—గుణవతియగు నొప్పుగ నత్రి
గణించిన్న సుత్రిని
రమణిబోలె భక్తితోడ
ప్రాణవిభుని గొలిచెదన్ ॥

[నిష్క్రమింతురు.]

అమ్మలారక్కలాలా కలుపోసెను నాటి
మీయింట్లకడ మీకు మేల్సేసినాను
మాయింట్లకును మేము మంచిగనుండగ
మయిన మిమ్ముల వేడు నరయ మము మీరు
ఎప్పుడు మఱువక దలచుకోవలయును
మిమ్ముల మమ్ముల చేదిని నేడు
గూర్చిన దైవాన్ని కొనియాడవలెను.



హారతి!	జయహారతి!	శుభహారతి!
భారతి!	పార్వతీ!	రమావతి!
హారతి!	జయహారతి!	శుభహారతి!

ఏతత్కవికృతము లింతవఱకు నచ్చుపడ్డవి.

(1)	భావముగళి	రు 0-4-0	రు 1—0—0.
(2)	జనపదములు	0-4-0	
(3)	కుమారికాశతము	0-4-0	
(4)	మాతృదేవీ సంకీర్తనము	0-4-0	
(5)	కలియుత్తము	0-4-0	
(6)	ప్రకృతిచందనము	0-4-0	రు 1—0—0
(7)	ఆత్మహత్య	0-8-0	
(8)	నెలబాలుడు	0-12-0	
(9)	వేణాను		
(10)	[illegible].		
(11)	వివిధకుసుమావళి (రెండవకూర్పు)	0-12-0	రు 1—0—0.
(12)	ఆగడపులు	0-12-0	
(13)	చదువులదుత్త	C- 4-0	రు 1—0—0
(14)	చిట్టికైత	0- 6-0	
(15)	పొట్టికత	0- 8-0	
(16, 17, 18)	త్రయి	0-14-0	రు 1—0—0
(19)	హోసేరు	0- 4-0	

— ◆ కొండకోలను —— పసితోత్సల ◆ —

ప్రత్యేక సౌకర్యము.

వెనుకటి పుటనుగల పాత్రములన్నియు నొకేపరి అయిదు రూపాయలకు గీసికొనువారు శాశ్వతపాఠకులుగ బరిగణింపఁ బడుదురు.

వివరములు వలసినను

పాత్రములు వలసినను

కవి కొండల వేంకటరావుగారు,

నరసాపురము,

పశ్చిమ గోదావరి,

అని వ్రాయనగు.

విశేష గమనిక.

పాత్రము (11) వివిధకుసుమావళి:— పాఠశాలల పఠనీయ గ్రంథముగ నంగీకరించబడినది.

పాత్రములు 1, 3, 6, 7, 8, 9, 10:—పుస్తకభాండాగారముల నిమిత్తమై యంగీకరింపబడినవి.